

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 24 మే 2024 9 పేజీలు


## దినదిన గండంగా మారిన
# కండక్టర్ల విధులు



- బస్సులు ఫుల్లు.. కలెక్షన్లు నిల్లు
- పద్మవ్యూహంల మారిన కండక్టర్ల డ్యూటీ



సూర్య హుజురాబాద్

ప్రస్తుత ఆర్టీసీ కండక్టర్ల జీవితం లీవులు లేక, విపరీతమైన ప్రయాణికుల ఒత్తిడిల మధ్య, మాటలు పడుతూ మానసిక ఒత్తిడిలో అవస్థలు పడుతు దిన దిన గండంగా గడుపుతున్నారు. మహిళల ఉచిత ప్రయాణం ప్రారంభమైన తర్వాత నుండి ఆర్టీసీ బస్సులకు విపరీతమైన ఆక్యుపెన్సి పెరిగింది. ఒకప్పుడు ప్రైవేటు వాహనాల్లో వెళ్లే వారు ఇప్పుడు మాత్రం ఆర్టీసీ బస్సుల్లోనే వెళు_న్నారు. రాష్ట్రంలో ఏ ఆర్టీసీ బస్సు చూసిన నిండు గర్భిణి లా అనిపిస్తుంది అంటే అతిశయోక్తి కాదు. గతంలో ఆర్టీసీ బస్సులో 40 మంది ఉన్నారంటే గొప్ప అట్లాంటిది మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రభుత్వం కల్పించిన వాటి నుండి క్రమక్రమంగా పెరుగుతూ 90 నుండి 120 మంది వరకు పెరిగింది. పెరిగిన ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచకపోవడం తో కండక్టర్లకు డ్రైవర్లకు తిప్పలు తప్పడం లేదు.

2 లో



## ఆగని ఇసుక అక్రమ రవాణా

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- అక్రమ రవాణా కు అండగా వీడీసీలు

సూర్య మెట్‌పల్లి

నూతన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను నిర్మూలించి మన ఇసుక అనే అప్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికే ఇసుక అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు గాను జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా మన ఇసుక యాప్ ను అధికారాల సమక్షంలో ప్రారంభించారు. అయినా మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని అధికారులు అవేం తమకు పట్టవన్నట్లు ప్రవర్తిస్తూ

(మిగతా 2లో)





## నిలబడి పనులు పూర్తి చేయించండి..

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దండి..
- జూన్ 12 లోపు పనులన్నీ కంప్లీట్ కావాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచన

2 లో



## ధాన్యాన్ని త్వరగా తరలించాలి

- లారీల సంఖ్య పెంచాలి
- కొనుగోలు కేంద్రాల పరిశీలనలో కలెక్టర్ అనురాగ్ జయంతి

2 లో

సూర్య చందుర్తి



# దినదిన గండంగా మారిన ఆర్టీసీ కండక్టర్ల విధులు

**సూర్య హుజురాబాద్**

ఇప్పుడు ఆర్టీసీ బస్సుల్లో కూర్చోవడం అటుంచి కాలు పెట్టి సందు లేదు అనే పరిస్థితి వచ్చింది. ప్రయాణికులు సైతం ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలంటే చుక్కలు కనపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్టీసీ కండక్టర్లు ప్రయాణికుల మధ్య నుండి వెళ్లి టికెట్లు ఇవ్వడం డబ్బులు తీసుకోవడం తిరిగి వారికి చిల్లర ఇవ్వడం తలకు మించిన భారమవుతుంది. ప్రతి ట్రిప్పులోను వందలాది మందికి టికెట్లు ఇవ్వడం కండక్టర్లు ఇబ్బంది పడడమే కాకుండా ప్రయాణికులతో ప్రతిరోజు వాగ్వాదాలు జరుగుతుండడం సర్వసాధారణమైంది.

**- ఎన్నో సమస్యలతో కండక్టర్లు**

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వచ్చిన తర్వాత ఆర్టీసీ కండక్టర్లు ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రయాణికుల రద్దీ తట్టుకొని డ్యూటీలు చేయడం ఇబ్బందిగా మారుతుంది. అవసరమైనప్పుడు లీవులు ఇవ్వడంలో అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. ఆరోగ్యం బాగా లేకపోతే సిగ్గు లీవ్ తీసుకుందామన్న అధికారులు ససేమిరా అంటున్నారు. రిటైర్మెంట్ అవుతుండడం కొత్త రిక్రూట్మెంట్ లేకపోవడం, ప్రయాణికులకు చిల్లర ఇవ్వడం లాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.

**- తగ్గిన కలెక్షన్లు**

ఎప్పుడు ఆర్టీసీ బస్సులు చూసిన తీవ్రమైన ప్రయాణికుల రద్దీతో వెళుతున్నాయి. కానీ డిపోకు కలెక్షన్లు మాత్రం రావడం లేదు. ఒక బస్సు డిపో నుండి బయటకు వెళ్లిందంటే దానికి టార్గెట్ గా గతంలో 29 వేల నుండి 35 వేల వరకు డిపో అధికారులు ఇచ్చేవారు. ప్రయాణికులు బాగా ఉన్న సమయంలో టార్గెట్ గురించి 40, 50 వేలు కూడా ఆదాయం వచ్చేది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇచ్చిన టార్గెట్ అటుంచి కేవలం మూడు లక్షలు 4 లక్షలు మాత్రమే వస్తున్నాయి. వచ్చే డబ్బులు డీజిల్ కు కూడా ఒక్కొక్కసారి సరిపోవడంలేదని ఆర్టీసీ అధికారులు వాపోతున్నారు. ఇటీవల ప్రవేటు బస్సులకు తక్కువ డీజిల్ పోసిన సంఘటనలు జరిగాయి. ప్రభుత్వం నుండి ఆర్టీసీకి డబ్బులు వస్తేనే ఆర్టీసీ మనుగడ సాధిస్తుంది తప్ప... లేకపోతే ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీకి తిప్పలు తప్పవని కార్మికులు అభిప్రాయపడుతున్నారు. ఉచిత బస్సుతో కండక్టర్లు డ్రైవర్లు మెకానికులకు మాత్రం తిప్పలు తప్పడం లేదు.

# ఆగని ఇసుక అక్రమ రవాణా

*(మొదటి పేజీ తరువాయి)*

అధికారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ ఇసుక రవాణాకు ఆజ్యం పోస్తున్నారు. డివిజన్ లో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక రవాణా అక్రమ ఇసుక వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తుంది.దీనికి తోడు అధికారులు అండదండలు ఉండడంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుందని చెప్పవచ్చు మెట్పల్లి డివిజన్ పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతాలైన ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలంలోని పలు గ్రామాలతో పాటు మెట్పల్లి మండలంలోని ఆత్మకూర్, రామలచ్చక్కపేట, ఆత్మనగర్, జగ్గసాగర్ గ్రామాల నుండి ఇసుక అక్రమ జోరుగా సాగుతోంది. ఇంత జరుగుతున్న మైనింగ్ రెవెన్యూ శాఖ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలున్నాయి. వ్యాపారానికి అడ్డు పడకుండా అధికారులకు ఇసుక వ్యాపారాలు భారీగా ముడుపులు ముట్టజెప్పుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కొందరు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల ఓనర్లతోని కుమ్మక్కై రాత్రి వేళలో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తూ భారీగా డబ్బులు మూటగట్టుకుంటున్నారు. ఇసుక వ్యాపారాన్ని అడ్డుకోవాల్సిన అధికారులే చూచి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

**పలుమార్లు పిర్యాధులు చేసినా ఫలితం శూన్యం...**

అక్రమ ఇసుక రవాణా చేసే ట్రాక్టర్లపై ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యమే అని చెప్పాలి. అక్రమ ఇసుక ట్రాక్టర్లను కట్టడి చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం గమనార్హం. డివిజన్ పరిధిలోని వాగులకు అనుకుని ఉన్న గ్రామాల్లో నుండి ఎలాంటి అనుమతులు లేకుండా భారీగా ఇసుకను తరలించడం, వాటికి అధికార పార్టీ నాయకులే అండదండలు ఉండటంతో రెచ్చిపోతున్న ఇసుకాసురులకు మండల అధికారులు సైతం చూసి చూడనట్టుగా ఉంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ, పోలీసు యంత్రాంగం నిఘా కూడా కొరవడింది అనే పలు విమర్శలు వ్యక్తం అవుతున్నప్పటికీ, కొన్ని చోట్ల అధికారులే అందినకాడికి చేతులు తడుపుకుని వదిలేస్తున్నారు అనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అక్రమ ట్రాక్టర్ల ద్వారా ఇసుక తరలిస్తుండగా చూసినవారు అడ్డుకుని ఆపే ప్రయత్నం చేసినవారిపై బల ప్రయోగానికి కూడా అక్రమార్కులు వెనుకాడటంలేదని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

**వీ డీ సీ ల కనుసన్నల్లో రవాణా...**

డివిజన్ పరిధిలోని ఇసుక కు అనువుగా ఉన్న గ్రామాల్లో గ్రామ అభివృద్ధి పేరిట ఏర్పడిన కమిటీలు ఇసుక అక్రమ రవాణా కు సహకరిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల్లో అభివృద్ధి పనుల పేరుతో ఇసుక తోడేందుకు అనుమతులు తీసుకొని పట్టణాలకు తరలించేందుకు అక్రమార్కులకు అనధికార పర్మిషన్లు ఇస్తున్నట్లు విస్వాసనీయ సమచారం.

# తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా**

**సూర్య జగిత్యాల**

ఆకాల వర్షాలకు నష్టపోతామని రైతులు అధైర్య పడవద్దని, తడిసిన ప్రతి గింజను కొను గోలు చేస్తామని, కొనుగోళ్ళు త్వరితగతిన పూర్తి చేస్తామని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా రైతులకుభరోసా కల్పించారు. .ప్రస్తుతం జిల్లాలో పరిధాన్యం కొనుగోళ్ళు ముమ్మరముగా జరుగు తున్నాయని గత యాసంగిసీజన్ లో గురు వారం నాటికి 2,50,427 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయగా ప్రస్తుతం ఈ యాసంగి లో ఏర్పాటు చేసిన 427 కొనుగోలు కేంద్రాల ద్వారా నేటి వరకు 3,60,547మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 598 కోట్ల రూపాయలు 48,529 మంది రైతుల ఖాతాలలో ఇప్పటికే జమచేయడం జరిగిందని తెలిపారు. గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం ఇప్పు టివరకు 1,10,100 టన్నుల ధాన్యం ఎక్కు వగా కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. ఇప్పటికి కొనుగోలు అంచనా ప్రకారం 90% కొనుగోళ్ళు పూర్తయ్యాయన్నారు. అలాగే రాష్ట్రంలో అత్యధిక ధాన్యంకొనుగోళ్ళు చేసిన జిల్లాలలో జిల్లా రెండవ స్థానంలో నిలిచిందన్నారు. నిజామా బాద్ జిల్లా 4 లక్షల టన్నులు కొనుగోలు చేయగా మన జిల్లాలో ఇప్పటికి 3,60,547 టన్నుల వరి ధాన్యం కొనుగోలుచేసి రాష్ట్రం లో రెండవ స్థానంలో



నిలిచింది.గత వారం రోజుల కొనుగోళ్ళను పరిశీలిస్తే, రోజుకు సుమారు 11,200 మెట్రిక్ టన్నులధాన్యం కొనుగోలు చేసి ప్రతి రోజు మిల్లులకి తరలించడం జరిగిందని వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 155కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేసు కొని ఇప్పటికే ఆయా కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సేకరణ పూర్తి చేయడం జరిగింది. మిగితా కొనుగోలు కేంద్రాలలో మిగిలి ఉన్న ధాన్యాన్ని ఈ నెల చివరి వరకు కొనుగోలు పూర్తి చేయవలిసిందిగా సంభందిత అధికారులను ఆదేశిం చారు. రాత్రి కురిసిన వర్షం కారణంగా పలు కొనుగోలు కేంద్రాల్లో దాదాపుగా 157 99క్వింటాళ్ళ ధాన్యం తడవగా ఇట్టి ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించడం జరిగిం దన్నారు. అదేవిధంగా తరలించిన ధాన్యం మిలు ్లలలో తొందరగా దిగుమతి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం తరలించుటకు తహ శీల్దార్లు, పౌరసరఫరాల నాయబ్ తహసీల్దార్లు, సహాయక ప్రాజెక్టు మేనేజర్, కమ్యూనిటీ కోర్డినేటర్, క్షేత్రస్థాయి సిబ్బంది ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి తడిసిన ధాన్యం బస్తాలను వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించారు. కొనుగోలు కేంద్రాలలో లారీల కొరత లేకుండా సంబంధిత తహశీల్దార్లు, పౌర సరఫరాల నాయబ్ తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ రైస్ మిల్లులలో త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంం ్నారు. వాతావరణ శాఖ వారి సూచనల ప్రకారం రాబోయే రోజుల్లో వర్ష సూచన ఉన్నందున రైతులు తమ ధాన్యాన్ని తడవకుండా కాపాడు కోవాలని సూచిస్తూ, వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకి ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితగతిన కొనుగోలు కేంద్రాలలో గల మొత్తం ధాన్యం వెనువెంటనే తూకం వేసి, కొనుగోలు చేసిన ధాన్యం సంచులని టార్పాలిన్లు లోకప్పి ఉండాలని కొనుగోలు కేంద్ర నిర్వహ ాకులని సంబంధిత అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలకు రైతులు అధైర్య పడొద్దని, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామనిఅలాగే కొను గోళ్ళను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజే శారు.

# నిలబడి పనులు పూర్తి చేయించండి..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వం మీపై పెద్ద బాధ్యత పెట్టింది.. పాఠశాలలను బాగు చేసే అవకాశాన్ని మీకిచ్చింది.. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.. ముందుండి నిలబడి పాఠశాలల్లో పనులన్నీ పూర్తి చేయించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం గంగాధర మండలం రంగారావుపల్లి, ఆచంపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన మరమ్మత్తు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో పనులన్నీ మన్నికగా ఉండేలా నాణ్యతతో చేపట్టాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ముందుండి పనులన్నీ పూర్తి చేయించాలని సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా టాయిలెట్స్, ఇతర మరమ్మత్తు పనులన్నీ జూన్ 12 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాల భవనాలకు సంబంధించిన ప్లాస్టరింగ్ నాణ్యతతో చేపట్టాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో ఉన్న పాత సామాగ్రిని స్థానికంగానే విక్రయించాలని సూచించారు. అధికారులు కూడా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వినయ్ కుమార్, ఎంపీడీవో రాము, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యాన్ని త్వరగా తరలించాలి

**సూర్య చందుర్తి**

కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని త్వరగా తరలించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. చందుర్తి మండలంలోని మర్రిగడ్డ, మల్యాల రుద్రంగి మండలకేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ తో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలను పరిశీలించి రైతులతో మాట్లాడారు ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు ఎంత దిగుబడి వచ్చింది? ఖరీఫ్ లో ఎంత? యాసంగిలో ఎంత దిగుబడి వచ్చిందో అడిగి తెలుసుకున్నారు కొనుగోలు కేంద్రాల వసతుల పై ఆరా తీశారు వరి కాకుండా ఇతర పంటలు సాగు చేస్తున్నారా? లేదా అని అడిగి తెలుసుకున్నారు మర్రిగడ్డ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలు ధాన్యం కాంటాలు, తేమ యంత్రాలు రిజిష్టర్లు తనిఖీ చేశారు ప్యాడీ క్లీనర్లు టార్పాలిన్లు ఉన్నాయా లేవా అని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీశారు అనంతరం కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలని సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు. లారీల సంఖ్యను పెంచాలని రైస్ మిల్లుల్లో అన్ లోడింగ్ త్వరితగతిన చేయాలని ఆదేశించారు రైతులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి జితేందర్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల మేనేజర్ జితేంద్ర ప్రసాద్ తహశీల్దార్లు శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచమ్మ తీర్థాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామంలో గురువారం మాల సంఘం అధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తీర్థాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుల్లతో ఊరేగింపుగా వెళ్లి గ్రామ శివారు లో గల పోచమ్మ దేవతకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. మాల సంఘ కుల సభ్యులు, మహిళలు, యువత ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.



# అవగాహన లోపంతో ప్రమాదాలు

## – పివి మదన్ మోహన్ రావు

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల జరుగుతున్న గ్యాస్ ప్రమాదాలు కేవలం అవగాహన లోపం వల్లనే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ గ్యాస్ వినియోగం పట్ల అవగాహన పెంచుకోవాలని ఉమ్మడి ఏపీ డీలర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పివి మదన్ మోహన్ రావు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో వినియోగదారులకు గ్యాస్ వినియోగం పట్ల జరుగుతున్న అవగాహన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ తమ వంట గ్యాస్ వాడకం దారులకు ప్రాథమిక భద్రతలో అవగాహన కల్పించటంలో భాగంగా ఇంటింటికి తమ డెలివరీ సిబ్బంది సందర్శించి వాడకం దారులు వినియోగిస్తున్న ఇండేన్ గ్యాస్ పనితీరును గమనించి



తొమ్మిది అంశాలతో కూడిన ప్రశ్నావళిని డెలివరి బాయ్ అప్ ద్వారా ఆయిల్ కంపెనీకి అనుసందానం చేస్తున్నారని అన్నారు. ఇటీవల జరిగిన గ్యాస్ ప్రమాదాలు పేద ప్రజలు నివసించే ప్రాంతాలు, ప్రమాదాల పట్ల అవగాహన లోపం జరిగాయని వచ్చిన నివేదిక ఆధారంగా అన్ని ఆయిల్ కంపనీలు తమ వద్ద నమోదైన గ్యాస్ వాడకం దారులకు ప్రాథమిక భద్రత చర్యలు చేపట్టాలని నిర్ణయించాయని అన్నారు. గ్యాస్ లీకేజీ వాసన గుర్తిస్తే 1906 టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. సురక్ష రబ్బరు ట్యూబ్ ఇటాలియన్ సాంకేతిక పరిజ్ఞా నంతో తయారు చేశారని, దాని కాలపరిమితి ఐదు సంవత్సరాలు అని, తయారీ తేది కాలం చెల్లిన తేదీని గమనించి నూతన రబ్బరు ట్యూబ్ కొరకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. గ్రీన్ రబ్బరు ట్యూబ్, నాన్ ఐస్ఐ రబ్బ రు ట్యూబుల వాడకం ప్రమాదకరం అని, ఏ కంపెనీ గ్యాస్ వాడతున్నామో ఆ కంపెనీకి చెందిన సిలిండర్ రెగ్యులేటర్ వాడే విధంగా జాగ్రత్త తీసుకోవాలని, లేకుంటే ప్రమాద భీమా వర్తించద ని అన్నారు. శాశ్వత వంటగ్యాస్ ప్లాట్ ఫాం లేకుం డా చెక్క బల్లలు ఏర్పాటు మనకు మనమే ప్రమా దాన్ని కొని తెచ్చుకునే అవకాశాలు ఉన్నాయని, కష్టమర్ల భద్రత చర్యల కొరకు ఆయిల్ కంపనీలు అందిస్తున్న సహకారాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ దేవేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పాత్రికేయ నూతన అడ్హక్ కమిటీ ఎన్నిక

**సూర్య చిగురు మామిడి**



చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో (టియుడబ్ల్యూజే) (ఐజేయు) సభ్యుల పాత్రికేయుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాత్రికేయులకు సంబంధించిన సమస్యలతో పాటు నివేశన స్థలాల సాధన, సంఘం బలోపేతం దృష్టి, సంస్థగత నిర్మాణంపై కులం కుశంగాచర్చించారు. అనంతరం మండల నూతన అడ్హక్ కమిటీని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా నాయకుడు, హుస్నాబాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ అనుబంధ సంఘం సీనియర్ సభ్యుడు జేరుపోతుల వెంకటస్వామి(ఆంధ్రజ్యోతి), మార్త ప్రకాష్(నమస్తే తెలంగాణ) హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, ఎండి రఫీ(చురకలు దినపత్రిక) హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శిల ఆధ్వర్యంలో ఆడహక్ మండల కన్వీనర్ గా పత్తెం రమేష్(మన తెలంగాణ),మండల కో కన్వీనర్ గా గాదె రఘునాథ్ రెడ్డి(ఆంధ్రప్రభ),సభ్యులుగా బొల్లుమల్ల రాజమౌళి (ప్రజాపక్షం),శేషం నరసింహచార్యులు(మనం), జేరిపోతుల సదానందం(సూర్య)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాత్రికేయులకు సంబంధించిన పలు అంశాలపై సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తెం శ్రీనివాస్ (మన తెలంగాణ),ముడికే కనకయ్య(తెలంగాణ రిపోర్టర్),ఎనగందుల అశోక్(విజన్ ఆంధ్ర),భోజనపెల్లి సాయి చరణ్(గ్రామ దండోరా),బుల్లి రంజిత్ కుమార్(విశాల భారతి), బొల్లి శ్రీనివాస్(వాయిస్ టుడే),సొన్నాయిల భరత్ (ప్రజా మంటలు),బండారి అజెయ్(వాయిస్ న్యూస్),గడ్డం అనిల్ కుమార్(ది క్రైమ్ న్యూస్)లు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై దృష్టి సారించాలి

**– కోనరావుపేట మండల కేంద్రంలో క్రీడాపోటీల ప్రారంభం**

**– కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు**

**సూర్య కోనరావుపేట**



యువత క్రీడల పై దృష్టి సారించాలని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎస్సై ఆంజనేయులు అన్నారు.గురువారం కోనరావుపేట మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ఆవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ,వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత యువతలో ఉన్న టాలెంట్ ను వెలికితీసేందుకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ లో భాగంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో రాణించిన జట్లకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల యువత ఈ పోటీలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు గొట్టె రామచంద్రం,శివతేజ,రాస రవీందర్ రెడ్డి,గంగుల ప్రశాంత్,ఎల్లయ్య,పోలీస్ సిబ్బంది జగన్,విశాల్,నాయకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కోర మీసాల శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**– పట్టు వస్త్రాలు సమర్పించిన ఈ వో కొండపర్తి రాజ్ కుమార్**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వెంకటేశ్వరుడి కళ్యాణంను ఆలయ అధికా రులు ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా అర్చకులు శేషం సత్యనారాయణ ఆచార్యులు ఉదయం నుండి స్వామివారికి స్వస్తి పుణ్యాహవాచనం పట్టాదివాసం , ధ్వజారోహణం, తదితరపూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను అందంగా పూలమాలలతో అలంకరించారు . స్వామివారికి ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్ పట్టు వస్త్రాలు సమర్పించారు,వేద పండితుల శేషం మధుసూదనాచార్యులు, శ్రీనివాసచార్యులు నవీన్ కుమార్ ఆచార్యులు రఘు కిరణాచార్యులు మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు భక్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణాన్ని తిలకించారు కల్యాణానికి హాజరైన భక్తులకు కొండ చక్రపాణి విజయ దంపతులు,పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో కొండపర్తి రాజకుమార్,సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకట రమణారెడ్డి,ఎంపీటీసీ సభ్యుడు మెడబోయిన తిరుపతి, ఆలయ చైర్మన్ గందె సంపత్, కమిటీ సభ్యులు, కార్యనిర్వాహణ అధికారిని బూట్ల కవిత,, ఆలయ కమిటీ సభ్యులుగ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు

## విద్యార్థుల యూనిఫాంల్లు నాణ్యత గా ఉండాలి

**– మునిసిపల్ కమిషనర్ నాగరాజు**

**సూర్య చొప్పదండి**



ప్రభుత్వం పాఠశాలల విద్యార్థుల కోసం తయారు చేసే యూనిఫామ్ లు నాణ్యత గా, మన్నికగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు సూచించారు. మెప్మా ఆధ్వర్యంలో చొప్పదండి మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని మెప్మా జిల్లా సంచాల కులు స్వరూప రాణి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా యూనిఫామ్ కూట్టే విధానం అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లో మాత్రమే కుట్టాలని విద్యార్థులకు సౌకర్యవంతంగా, నాణ్యత గా ఉండేలా కుట్టాలని ఆదేశించారు. మెప్మా డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి మానస, మెప్మా ఆర్పీ లు పాల్గొన్నారు.

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



గౌతమ బుద్ధుని 2568వ జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భం గా బుద్ధుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. బుద్ధుని బోధనల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సంధ్యల వెంకన్న, సొల్లు బాబు, వేల్పుల రత్నం, ఓదేలు, మోరే సతీష్, రామ్ రాజేశ్వరరావు, రొంటాల బుచ్చయ్య, సమ్మన్, సమ్మన్న, కొమురయ్య, ఏనూరి అశోక్, స్వామి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాగంపేట విద్యుత్ సమస్యలపై ఎస్ ఈ కి వినతి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రాగంపేట లో ఓవర్ లోడ్ ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల స్థానంలో అధిక సామర్థ్యం ఉన్నట్రాన్స్ఫార్మర్ లను బిగించాలని జిల్లా విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ గంగాధర్ కు జిల్లా విద్యుత్ కార్యాలయంలో రాగంపేట ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లపై అదనపులోడుతో గృహపకరణాలు చెడిపోవడంతో పాటు తరచుగా ట్రాన్స్ఫార్మర్లు కూడా మొరాయిస్తున్నాయని అన్నారు.వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అధిక మోటార్లు ఉన్నప్పటికీ విద్యుత్ అధికారులు అధిక సామర్థ్యం గల ట్రాన్స్ఫార్మర్లు అమర్చడంలో అశ్రద్ధ కనబరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంపీటీసీ సభ్యుని ఫిర్యాదు పై నివేదిక సమర్పించవలసిందిగా విద్యుత్ పర్యవేక్షక ఇంజనీర్ ఆర్నకొండ సబ్స్టేషన్ సహాయక ఇంజనీర్ ను ఆదేశించినట్లు తెలిపారు.

## శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



వేసవి సెలవుల్లో వివిధ సంస్థలు ఇస్తున్న శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని పొంది వాటిని సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని బాలికల పాఠశాలలో అమెరికన్ – ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిత కేంద్రంలో ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సమావేశం జరిగింది. ఫౌండేషన్ ద్వారా 8, 9,10 తరగతుల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నెల రోజుల పాటు ఉచిత నైపుణ్యాభివృద్ధి వేసవి శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ శిబిరంలో సైన్స్, గణితం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ తో పాటు స్క్రాచ్ కోడింగ్( యానిమేషన్) కు సంబంధించిన వివిధ విషయాలపై విద్యార్థులకు శిక్షణను ఇచ్చారు. ముగింపు సందర్భంగా విద్యార్థులు వారు నేర్చుకున్న పలు అంశాలపై ప్రాజెక్టులు రూపొందించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందించారు. పిల్లల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కోఆర్డినేటర్ స్వప్నను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. తిరుమల, ఆసియా, సొల్లు సారయ్య, కుండా సత్యం, అమెరికన్ – ఇండియా ఫౌండేషన్ కో ఆర్డినేటర్ స్వప్న, ప్రతినిధులు శృతి, జస్టి అలెక్స్, మహేందర్, మహేష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**సూర్య, జమ్మికుంట రూరల్**

విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని విలాసాగర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పట్టణ సీఐ వరగంటి రవి తెలిపిన వివరాల ప్రకారం.... బుధవారం రాత్రి విపరీతమైన గాలి, వాన వలన ఆ గ్రామానికి చెందిన వేల్పుల శ్రీనివాస్(43) కు చెందిన ఇంటి సర్వీసు వైరు లూసు అయి క్రిందకు వేలాడుతుండగా గురువారం ఉదయం ఇంటిలోనికి వచ్చే సర్వీస్ వైరు ను కర్రతో సరిచేసే క్రమంలో సర్వీస్ వైరు తెగి ప్రమాదవశాత్తు తన మీద పడి కరెంట్ షాక్ వల్ల మరణించాడు. మృతుడి భార్య వేల్పుల మల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వరగంటి రవి తెలిపారు.

## పిఎంఎస్శ్రీహెచ్ఆర్ఐ పర్యవేక్షుడిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్

**సీపీడీ సూర్య, చొప్పదండి**



ప్రధాన మంత్రి స్కూల్స్ ఆఫ్ రైసింగ్ వనరుల పర్యవేక్షకుడిగా చొప్ప దండి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమేష్ ఎంపికయ్యారు.నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ -20 లో భాగం గా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో గ్రామీణ విద్యా విధానాన్ని బలోపేతం చేయడానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 855 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేయగా కరీంనగర్ జిల్లా నుండి 12 స్కూల్లు ఎంపికయ్యాయి. అందులో చొప్పదండి మోడల్ స్కూల్ ఎంపిక కావడం గర్వకారణం.ఇందులో ఒక్కో స్కూల్ కు గ్రామీణ విద్యా విధానం బలోపేతం చేసేందుకు వనరుల సమాకుర్చడం, పర్యవేక్షణకు 5 సంవత్సరాల కాలానికి 2 కోట్ల రూపాయలు చొప్పున వస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుండి 33 మంది ప్రధాన ఉపాధ్యాయులకు హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లో 3 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణలో చొప్పదండి పిఎం శ్రీ మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమేష్ పాల్గొని శిక్షణ, నియామక, పర్యవేక్షుని గా ప్రశంసా పత్రం రాష్ట్ర విద్యా శాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేషం చేతుల మీదుగా అందుకున్నట్లు ప్రిన్సిపాల్ కోల రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర సర్వ శిక్ష అభియాన్ డైరెక్టర్ ఎస్ పి డి బట్టు మల్లయ్య,ఏఎస్పిడి రమేష్,జేడీ రాజీవ్, జేడీ వెంకట నర్సయ్య పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 24 మే 2024


# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి

## - ఏఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత డిమాండ్

**6సూర్య జగిత్యాల**

నేషనల్ హెల్త్ మిషన్ స్కీంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రావల్సిన మార్చి, ఏప్రిల్ , మే 3 నెలల వేతనాలతో పాటు 7నెలల పి.ఆర్.సి. ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఏఎన్ఎం,ల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మసిస్ట్, డ్రైవర్స్ వివిధ రకాల క్యాడర్ లకు సంబంధించి జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కవ్వం లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశామని ఏ ఎన్ ఎం ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పడాల మమత తెలిపారు. 3 నెలల వేతనాలు, 7నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించాలని ల్యాబ్ టెక్నీషియన్, ఏ ఎన్ ఎం , ఫార్మసిస్ట్, డ్రైవర్ల విభాగాల అధ్యక్షుల ఆధ్వర్యంలో ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ కర్ణన్ ను కలిసి గురువారం హైదరాబాద్ లో వినతి పత్రం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా మమత



మాట్లాడుతూకాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరు పేద, మధ్యతరగతికి చెందినవారే ఉన్నామని అన్నారు. గత మార్చి, ఏప్రిల్ , మే 3 నెలల వేతనాలు అందకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దినసరి, నెలసరి ఖర్చులు చెల్లింపులు చేయలేక కుటుంబ పోషణ కష్టతరముగా మారిందన్నారు. కమిషనర్ కర్ణన్ సానుకూలంగా స్పందించి పది రోజుల్లోగా పెండింగ్లో ఉన్న వేతనాలను ఇస్తామని, ఏరియార్స్ కు సమయం పడుతుందని చెప్పారని మమత వివరించారు..అలాగే జగిత్యాల జిల్లాలో ఏఐటియూసి నాయకులు వెన్న మహేష్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారికి వేతనాలు, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని కలెక్టరేట్ లో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ల సంఘం పక్షాన శంకర్, డ్రైవర్ల పక్షాన రాంరెడ్డి ల్యాబ్ టెక్నీషియన్లు తిరుమలరెడ్డి, సమీ, ఆనంద్,పండరి, రాజశేఖర్, రాణి ,నరసింహ,ఏ ఎన్ ఎం లు అనురాధ, ధనలక్ష్మి, మాదేశి శిరీషా, మేరీ, మరియా, శైలజ, పద్మ, శృతి, చందు, సత్యనారాయణ, సంతోష్, సురేష్, గంగాధర్, తిరుమలేష్ వివిధ క్యాడర్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# హత్య కేసులో నిందితుడి అరెస్ట్...

## - వివరాలు వెల్లడించిన డీఎస్పీ ఉమామహేశ్వర రావు

**సూర్య మెట్పల్లి:-**

అక్రమ సంబంధం తో మహిళా హత్య కేసులో నిందితుడు షేక్ అప్సార్ (29) ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ ఉమామహేశ్వర రావు వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన సింగం మమత (38) తన భర్త గంగాధర్ తో విడాకులు జరగగా కూతురు, కొడుకుతో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఓ ఇంట్లో అద్దెకు ఉంటుంది.మమతకు పట్టణానికి చెందిన షేక్ అప్సర్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగుతుంది. అయితే ఈ అక్రమ సంబంధం కారణంగా అప్సార్ కు తన భార్యతో గొడవలు జరిగేవి ఈ క్రమంలో సోమవారం అర్ధరాత్రి మమత కు అప్సార్ కు మధ్య గొడవ జరగడంతో అప్సార్ మృతురాలిని కేబుల్ వైర్ తో గొంతునులిమి,కత్తితో పొట్టలో పొడవడం తో అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు.ఆయన వెంట సీ ఐ నవీన్, ఎస్ఐ చిరంజీవి ఉన్నారు.

# ఎస్.వి.రమణకు విశ్వకర్మ లెజెండరీ అవార్డు

**సూర్య జగిత్యాల**



విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ హైద్రాబాద్ వారి 8వ వార్షికోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం జగిత్యాల పట్టణ అధ్యక్షులు సంకోజి వెంకటరమణ 2024 సంవత్సరానికి గాను విశ్వకర్మ లెజెండరీ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డుకు వివిధ రకాల సేవలు అందించిన జాతీయ స్థాయిలో 55 మంది సభ్యులను ఎంపిక చేసి పురస్కారాలు అందించనున్నారు. విశ్వబ్రాహ్మణ యువతకు ఇచ్చే విశ్వకర్మ వారియర్స్ పురస్కారాన్ని విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ కార్యక్రమంలో ఆయా రంగాల్లో విశేష ప్రతిభను కనబరిచి అసమాన కృషితో సమాజ శ్రేయస్సుకై తమవంతు సేవలందిస్తున్న వారికి విశ్వబ్రాహ్మణ "విశ్వకర్మ లెజెండరీ అవార్డ్" ను ఈనెల 26న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో అందజేయనున్నారు. ప్రతిష్టాత్మకమైన అవార్డుకు ఎంపికైన జగిత్యాల జిల్లా కు చెందిన సంకోజి వెంకటరమణ మాట్లాడుతూ నన్ను ఈ అవార్డుకు ఎంపిక చేసిన విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ హైదరాబాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకంతో ఈ అవార్డు ఎంపిక చేయడం నాకు చాలా సంతోషం కలిగిందన్నారు. ఇదే ఉత్సాహంతో మరింత సేవా కార్యక్రమాలు చేపడతానని ఎస్వి రమణ తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన జగిత్యాల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు టీవీ సత్యం, జిల్లా కుల పెద్దలకు సహకారం అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు

# సాయిబాబా దేవాలయంలో ఘనంగా బుద్ధ పౌర్ణమి వేడుకలు.

**సూర్య, రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో బుద్ధ పౌర్ణమి సందర్భంగా సాయిబాబా దేవాలయంలో పండితులు శివ శంకర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకాలతో అర్చనలు చేసి,మంగళ హారతులు ఇచ్చారు.ఇట్టి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు సాయప్ప ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మహిపాల్ రెడ్డి,సింగనీ నవీన్, సురకంటి నాగిరెడ్డి,కటిక రాజేశం,సామల్ల మధు, చిన్న లింబాద్రిగౌడ్,నేరెళ్ల లక్ష్మయ్య,మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# బేటి బచావో బేటి పడావో పై అవగాహన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా మహిళా సాధికారత బృందం వారు జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి గ్రామంలో మహిళలకి బేటి బచావో బేటి పడావో పథకంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బాలికను చదివించాలని విద్యతోనే మహిళ సాధికారత సాధ్యమని పేర్కొన్నారు. మహిళల పట్ల జరుగుతున్న హింసలకి వాటి నిరోధానికి మహిళలు శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవ్వడానికి కృషి చేయాలన్నారు. సఖి 181, 1098 చైల్డ్ హెల్ప్ లైన్, తదితర టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి అవగాహన కల్పించారు. మహిళా శిశు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంట్లో తల్లిదండ్రులను బాగా చూసుకోకపోయినా 14567 నెంబర్ కి ఫోన్ చేయాలని, వికలాంగులకి ,పింఛన్ సదరం సర్టిఫికెట్ కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేయాలన్న, టోల్ ఫ్రీ నెంబర్లకి ఫోను చేయాలని సూచించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో పథకం గురించి, సుకన్య సమృద్ధి యోజన బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాల గురించి,వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ఫీల్డ్ ఆఫీసర్ చిరంజీవి, మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, ( ఫైనాన్షియల్ లిటరసీ స్పెషలిస్ట్ హీమాశ్రీ మహిళలు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య,రాయికల్**

మండలంలోని భూపతిపూర్ గ్రామంలో శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు తిరునగిరి వెంకట గోవింద రాజస్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున జాతర,అన్నదాన కార్యక్రమం, రథోత్సవ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల అర్చకులు రామకృష్ణ, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,వైస్ ఎంపిపి యచమనెని మహేశ్వర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు నూకల గంగాధర్, బోగ రాజశేఖర్,కామని లక్ష్మణ్, గ్రామ యువత, మహిళలు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం..

## - కొడుకు అక్కడికక్కడే మృతి - తండ్రి పరిస్థితి విషమం

**సూర్య మెట్పల్లి:-**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో లారీని కారు ఢీకొన్న ఘటన అర్ధరాత్రి చోటు చేసుకుంది ఈ ఘటనలో కుమారుడు అక్కడికక్కడే మృతి చెందగా తండ్రి పరిస్థితి విషమంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మెట్పల్లి పట్టణానికి చెందిన మహాజన్ శివరామకృష్ణ తన కొడుకు అక్షయ్ కారులో హైదారాబాద్ నుండి మెట్పల్లి వస్తుండగా ఇబ్రహీంపట్నం మండలం బండలింగాపూర్ (గండి హనుమాన్ దేవాలయం) శివారులో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొన్నారు. స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా అప్పటికే కొడుకు అక్షయ్ మరణించినట్లు గుర్తించారు. తండ్రి శివరామకృష్ణకు రెండు కాళ్ళు, ఒక చేయి విరిగిందని పరిస్థితి విషమంగా ఉందని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ప్రమాదం లో కారు నుజ్జునుజ్జయింది. సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# పట్టుదలతో సాధించలేనిదేదీ లేదు

## - మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి

**సూర్య జగిత్యాల**

కృషి పట్టుదల ఉంటే సాధించలేనిదేది లేదని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాల్లో జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ పూర్తి చేసిన సరిగల్ల శ్రీయ 2009 వ ర్యాంకు సాధించిన సందర్భంగా జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్ పుష్పగుచ్చం అందించి విద్యార్థినిని అభినందించారు. గురువారం జిల్లా కేద్రంలోని మున్సిపల్ ఛైర్పర్సన్ నివాసంలో కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చైర్ పర్సన్ ను మర్యదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడతూ ప్రతి వ్యక్తిలోనూ ఏదో ఒక కోణంలో ప్రతిభ దాగి ఉంటుందన్నారు. ఆయా ప్రతిభను గుర్తించి వారిని ఆ మార్గంలో రాణించేలా ప్రోత్సహాన్ని ఇవ్వడం ప్రతి ఒక్కరి భాద్యత అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండంట్ శ్రీపాద నరేష్, ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్, పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
**-కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ**
**-కాట్నపల్లి ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి, గోదాం లను పరిశీలిన**

**సూర్య-పెద్దపల్లి రూరల్/సుల్తానాబాద్**



జిల్లాలో ధాన్యం కొనుగోలు, తరలింపు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామం ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ చేసి, సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి, గోదాం లను అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, వేగవంతంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారుల ను సూచించారు. అనంతరం కాట్నపల్లి గ్రామంలోని ధనలక్ష్మి రైస్ మిల్లులో ధాన్యం దిగుమతి ప్రక్రియ, గోదాములను పరిశీలించి, ఎప్పటి కప్పుడు ధాన్యం దిగుమతి వెంట వెంటనే పూర్తి చేసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోత విధించడానికి వీల్లేదని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ , రైస్ మిల్లర్లు,రైతులు పాల్గొన్నారు.

## రోడ్డుపై షెడ్డు నిర్మాణం తొలగించాలి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణం శాంతి నగర్ శ్రీ కోదండ రామాలయం ముందు పాత రైల్వే గేట్ కు వెళ్ళే తారు రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న షెడ్డు నిర్మాణాన్ని తొలగించాలని కాలని వాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం జిల్లా కలెక్టర్, మున్సిపల్, ఆర్ అండ్ బీ కార్యాలయాల్లో పిర్యాదు చేసినట్లు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వెల్లడించారు. రోడ్డుపై షెడ్డు నిర్మాణం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పద్మ, సత్యవతి, అలివేని, రమణ, సునీత, అరుణ, అంజలి, దేవిక, రాధ, హారిక, విజయ, పోషం, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం షీ టీం..

**సూర్య పెద్దపల్లి టౌన్**



మహిళల భద్రత కోసమే షీ టీం పనిచేస్తుందని షీ టీం ఇంచార్జి ఎస్ఐ రాజేంద్రప్రసాద్ అన్నారు. పెద్దపల్లిలో ఐటిఐ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు భద్రత, ఆన్లైన్ మోసాలపై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలు, జనసమీకరణ ప్రాంతాలు, మాల్స్, కాలేజీల వద్ద షీ టీం నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఎవరైనా వేదింపులకు గురిచేస్తే మహిళలు ఎట్టి పరిస్థితులలో బయపడొద్దని ధైర్యంగా 6303923700 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలు తెలపాలని వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అత్యాశలకు పోయి సైబర్ క్రైం, ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ కు గురవుతున్నారని, అమ్మాయిలు ఇన్స్టా ద్వారా ఫేస్ మార్ఫింగ్లకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థినిలు, తోటి స్నేహితులు, ప్రేమ పేరుతో చాటింగ్లు చేసి ఫోటోలు సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడం మానుకోవాలని సూచించారు. %రి% మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే బ్లాక్మేల్ బెదిరింపులు ఉంటే దయల్ 100 కానీ, మోసాలకు సైబరం 1930 కు సమాచారం అందించాలని విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఏఎస్ఐ మల్లారెడ్డి, ఉమెన్ పిసి స్నేహలత, సురేష్ కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

## శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని 700 సంవత్సరాల పురాతనమైన శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు సాగరాచార్యుల వారి ఆధ్వర్యంలో 15 హోమ గుండాలు ఏర్పాటు చేసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, వినాయక పూజా కార్యక్రమం చేయడం జరిగింది. ఇట్టి పూజా కార్యక్రమంలో గ్రామస్తులు, హనుమాన్ మాలధారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శివరామకృష్ణ భజన మండలి వారి ఆధ్వర్యంలో భజన పాటల కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. అనంతరం ఆలయ రథం వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామంలోని వాడవాడలకు ఊరేగింపు తీసుకెళ్లడం జరిగింది. ఆ భగవంతుని యొక్క ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో ఆనందంగా ఉండాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక సత్తయ్య, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్,మాజీ ఉప సర్పంచ్ వేముల కనకయ్య, బుస మల్లయ్య,డాక్టర్ శరణ్య మారుతి,మామిడి హరీష్,అంజి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎడ్ సెట్ పరీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ రాష్ట్ర ఎడ్ సెట్ మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం ప్రశాంతం గా ముగిసింది. 83 శాతం మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఉదయం 150 మందికి 123 మంది, మధ్యాహ్నం 150 మందికి 125 మంది హాజరైనట్టు ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం నిర్ణీత సమయం ముగిసే సరికి ఒక విద్యార్థిని ఆలస్యంగా రావడంలో పరీక్ష రాసేందుకు అనుమతి ఇవ్వలేదు. రామగిరి పోలీసుల బందోబస్తు నడుమ పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

## 24న విత్తనాల చట్టంపై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో 24వ తేదీన వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖ వారు సంయుక్తంగా సమావేశం (విత్తనాల చట్టం) నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం లో రాబోవు వాన కాలంలో - నకిలీ విత్తనాలు అమ్మకం కట్టడి చేయడం , విత్తన లావాదేవీలు - క్రయ విక్రయాలు పై పాటించాల్సిన నియమ నిబంధనలు - సూచనలు వివరించడం జరుగుతుంది. కావున కమాన్ పూర్ మండలం పరిధిలోని సమస్త లైసెన్సుడు విత్తన వ్యాపారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## ఆపదవేల స్నేహ హస్తం

**- అనారోగ్యంతో ఉన్న పూర్వ మిత్రుడికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తమతో కలిసి చదువుకున్నాడన్న మమకారంతో తోటి మిత్రుడి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం పూర్వ స్నేహితులు తల కొంత పోగుచేసి ఆర్థిక సహాయం అందజేశారు. మండల కేంద్రమైన కాల్వ శ్రీరాం పూర్ గ్రామానికి చెందిన ఎం.డి. యాకుబ్ అనారోగ్యంతో గత పది రోజుల నుండి జమ్మికుంట ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలుసుకున్న 2002-03 బ్యాచ్ కి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శ్రీరాంపూర్ పూర్వ విద్యార్థులు అంతా కలిసి ఆస్పత్రిలో ఉన్న తమ మిత్రుడిని కలిసి పరామర్శించి, మనో ధైర్యాన్ని అందించి స్నేహితులంతా సమకూర్చిన రూ 20 వేల రూపాయలను అతడికి అందించి ఆసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిలుముల శ్రీనివాస్, ఆషాడపు సురేష్, జాలిగం రాజ్ కుమార్, కనవేన స్వామి, మెట్టు శ్రీకాంత్, యాకూబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**-డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విత్తన ఎరువుల డీలర్లు నాసిరకం విత్తనాలు అమ్మితే చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని పెద్దపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్ పేర్కొన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి రైతు వేదిక లో మండల వ్యసాయాధికారి నాగార్జున ఆధ్వర్యంలో శ్రీరాంపూర్, ఓదెల మండలాల విత్తన, ఎరువుల డీలర్స్ కు వానాకాలం విత్తనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని డీలర్స్ అందరు తప్పకుం డా విత్తనాలకు సంబంధించిన రశీదులు దగ్గర వుంచుకొని, రైతులకు ఇవ్వాలని, రైతులకు మేలు విత్తనాలనే అమ్మాలని సూచించారు. ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే తెలపాలన్నారు. డీలర్స్ అందరు రైతులకు అమ్మిన విత్తన రసీదు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్, ఓదెల మండలాల డీలర్స్, మండల వ్యసాయాధికారి ఏఓ నాగార్జున, పెగడపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం...

**సూర్య పెద్దపల్లి టౌన్**



శివరాత్రి రోజు అగ్ని ప్రమాదం వలన మూడు షాపులు దగ్ధమైనాయి. వారికి ఆర్థిక సాయం అందించడానికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ద్వారా సేకరించిన మొత్తం ఆర్థిక సహాయాన్ని ముగ్గురు షాపుల యజమానులకు వారి షాపుల వద్ద ( శారదా కంప్లెక్) అందించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్ మాట్లాడుతూ ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్క వ్యాపారస్తునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమల్ కిషోర్ శారదా, ఉపాధ్యక్షులు మాదురి వినోద్ కుమార్, కోశాధికారి కొమురవెల్లి జయప్రకాష్, మిట్టపల్లి మధునయ్య, హైటెక్ శ్రీనివాస్,కట్ట సదానందం మరియు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సకాలంలో పూర్తి చేయాలి

**– రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఉపాధి హామీ పథకం టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక కమిషనర్ బి.షఫియుల్లా అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ప్రత్యేక కమీషనర్ బి.షఫియుల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల లక్ష్యాలు, లేబర్ టర్న్ ఔట్, మొక్కల పెంపకం వివరాలు, స్వచ్ఛ భారత మిషన్, గ్రామాలలో పారిశుధ్య చర్యలు, తదితర వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పని ప్రదేశాల వద్ద కూలీల కోసం అవసరమైన కనీస వసతులు కల్పించాలని అన్నారు. ప్రతి మండలానికి ఉపాధి హామీ పథకం క్రింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, ప్రతి గ్రామం వారీగా రెగ్యులర్ గా రివ్యూ నిర్వహిస్తూ మంజూరు చేసిన ఉపాధి హామీ పనులు త్వరితగతిన సకాలంలో పూర్తయ్యేలా మండల స్థాయి అధికారులు చొరవ చూపాలని ఆయన తెలిపారు. ఉపాధి హామీ పనులలో 60 శాతం వరకు వ్యవసాయ ఆధారిత వసతుల కల్పన పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. ఫార్మ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, నర్సరీ ప్లాంటేషన్, భూ అభివృద్ధి పనులు, కాల్వలో చెత్త తొలగింపు వంటి పనులపై దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే నాటికి మంజూరు చేసిన ఉపాధి హామీ పనులు మొత్తం పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.

ప్రతి మండలానికి ఫార్మ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, హార్టికల్చర్ అభివృద్ధి, నర్సరీ ప్లాంటేషన్, భూమి లెవెలింగ్ పనులు మొదలగు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మొక్కల పెంపకం కోసం అనువైన స్థలాలను ముందుగానే గుర్తించి, ఉపాధి హామీ పనుల క్రింద గుంతల తవ్వకం పనులు పూర్తి చేయాలని, నర్సరీ ప్లాంటేషన్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు మొక్కలు సకాలంలో సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వానాకాలంలో కురిసే ప్రతి వర్షపు నీటి చుక్కను వినియోగించుకునేలా భూగర్భ జలాలను పెంచాలని, జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో అవసరమైన మేర ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలన్నారు. ప్లాస్టిక్ చెత్త నిర్వహణకు స్వశక్తి మహిళా సంఘాలు గ్రామ సంఘాలచే ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని, మండలంలో సెంటర్, గ్రామానికి దూరంగా ప్లాస్టిక్ చెత్త నిర్వహణ యూనిట్ లను స్వతంత్రంగా నడిచే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కఅధికారి చాలెంజ్ గా తీసుకుంటూ గ్రామాలలో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజు చెత్త తరలింపు చేయాలని, రోడ్లను శుభ్రం చేయాలని, బయట చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుబాటులో ఉన్న వసతులను, సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ క్లీన్ అండ్ గ్రీన్ గ్రామాల ఏర్పాటు దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, జిల్లా ప్రజా పరిషత్తు సీఈవో నరేందర్ , స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ మురళి, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, ఏపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సీసీ కెమెరాలు ప్రారంభించిన ఎస్పీ

**– 2.50 లక్షలు విరాళం అందించిన అశ్విని హాస్పిటల్**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరా లు కీలక పాత్ర పోషిస్తాయని, నేరా లను కట్టడి చేయవచ్చని సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నా రు. గురువారం మండల కేంద్రం లోని ప్రధాన వీధులు, చౌరస్తాల్లో అశ్విని హాస్పిటల్ ఎండీ అభినయ్ ఆధ్వర్యంలో రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన 26 సీసీ కెమెరాలను ఎస్పీ అఖిల్ మహాజన్ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.... నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితు ల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయో గపడుతుందన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు భారీ మొత్తంలో విరాళం



అందజేసిన డాక్టర్ అభినయ్ ను సన్మానం చేశారు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్సై రమకాంత్,పాల్గొన్నారు.

## రాజన్నాలయ ఇంచార్జి ఈఓగా బాధ్యతలను చేపట్టిన రామకృష్ణ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రాజన్న ఆలయ ఈఓ డి.కృష్ణ ప్రసాద్ అనారోగ్య నేపథ్యంలో 15 రోజులు సెలవులో ఉన్నందున ఆర్జేసి రామకృష్ణ ను రాజన్న ఇంచార్జి ఈఓ గా కమీషనర్ ఆదేశాల మేరకు గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు.

## హనుమాన్ శోభాయాత్రకు విరాళాన్ని అందజేసిన యుప్ టీవీ సీఈవో

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో హనుమాన్ భక్తులు భక్తి శ్రద్ధలతో పవిత్రమైన నియమ, నిష్ఠలతో హనుమాన్ మాలధారణ ధరించినా 60 మంది హనుమాన్ భక్తులు అందరూ కలిసి మండల కేంద్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భారీ హనుమాన్ శోభయాత్రని నిర్వహించాలని నిర్ణయించారు. అందులో భాగంగా యుప్ టీవి సిఈవో పాడి ఉదయనందన్ రెడ్డిని శోభాయాత్ర కోసం హనుమాన్ భక్తులు విరాళాన్ని అడగగా వెంటనే స్పందించిన పాడి ఉదయ నందన్ రెడ్డి వారి అనుచరులతో హనుమాన్ శోభయాత్రకి రూ. 10,016 విరాళంగా అందించారు. ఈ సందర్భంగా హనుమాన్ మాలధారణ భక్తులు మాట్లాడుతూ ఆ శ్రీరాముడు, ఆంజనేయుని ఆశీస్సులు పాడి ఉదయనందన్ రెడ్డి కి, వారి కుటుంబ సభ్యుల పైన ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు, మాజీ జెడ్పీటిసి దాసరపు ప్రభాకర్, అమృత ప్రభాకర్, సమీళ్ల చిట్టి, మంతెన శ్రీధర్, తాళ్లపల్లి కుమార్ స్వామి, దాసరపు వంశీకృష్ణ, తోట్ల రాకేష్, సిరిగిరి రాజశేఖర్, కోరే రాకేష్ పాల్గొన్నారు.

## భూసారంతోనే మేలైన సాగు

**సూర్య, వీణవంక**



భూసారం తోనే మేలైన పంటల దిగుబడి వస్తుందని ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ప్రతినిధులు పేర్కొన్నారు. వీణవంక మండలంలోని ఘన్ముకుల లో ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ ఆధ్వర్యం లో భూసార పరీక్షలు నిర్వ హించారు. ఈ పరీక్షల ఆధారంగానే రైతులు పంటలకు ఎరువులను వాడాలని కంపెనీ ప్రతినిధులు సూచించారు. నత్రజని, భాస్వరం, పొటాష్ లతో పాటు సూక్ష్మ పోషకాలను సరైన సమయంలో సరైన మోతాదులో వాడాలని తెలిపారు. ప్రధమ పోషకాలతో పాటు ద్వితీయ సూక్ష్మ పోషకాలను తప్పనిసరిగా వాడాలని ఎరిస్ కంపెనీ డెవలప్ మెంట్ ఆఫీసర్ మునీందర్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ రమేష్ సూచించారు. సేంద్రీయ పచ్చిరొట్ట ఎరువులను వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులతో పాటు ఏరిస్ కంపెనీ సిబ్బంది సురేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, రాజు పాల్గొన్నారు.

## క్రీడలను సందర్శించిన అదనపు ఎస్పీ చంద్రయ్య

**సూర్య చందుర్తి**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారం చందుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న మండల స్థాయి వాలీబాల్ కబడ్డీ పోటీలను చంద్రయ్య సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఎస్సై శ్రీకాంత్ క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు

## దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ పోటీలు

**– ప్రారంభించిన సీఐ,ఎస్ఐ..**

**సూర్య బోయినపల్లి**



గురువారం రోజున బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ – 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీల క్రీడాలు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో ప్రారంభించిన సిఐ శ్రీనివాస్, ఎస్ఐ పృధ్విధర్ గౌడ్.అనంతరం వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువత చేతిలో ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, అదే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు,మాధకద్రవ్యాల వలన కలుగు అనార్ధలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ – 2024 లో భాగంగా ఈక్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ,ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయి అన్నారు.యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని, అదే స్ఫూర్తి ని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలని అన్నారు. క్రీడ ఓటమి చెందిన వారు తమ లోపాలను సవరించుకొని ముందుకు వెళ్లడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ,క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి

**– ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్రంలో గత పది ఏళ్లలో గాడి తప్పిన విద్య వ్యవస్థను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరిదిద్దాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ లో ఏఐఎస్ఎఫ్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని, సిఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీ అరికట్టే విధంగా చర్యలు తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని అన్నారు. ఎన్నికల హామీలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే అమలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక విద్యార్థులు సర్టిఫికెట్ల కోసం కళాశాలలకు ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఉందని, రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగా బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు, యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీ చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యా ప్రమాణాలు పెరిగేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో విద్యార్థులకు, యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటిలు, ల్యాప్ టాప్స్, ఫీజుల పేరిట ప్రైవేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని అన్నారు. ప్రభుత్వం విద్యాశాఖ ఫీజుల నియంత్రణకి కఠిన చట్టాలు అమలు చేసి నిబంధనలు పాటించని విద్యాసంస్థలను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్, సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్షుడు వేణు గోపాల్, నాయకులు రోహిత్, కృష్ణ, వంశీ, రవి తదితరులు పాల్గొన్నారు.

# మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**- భూమి కేసులో వ్యక్తి పై కేసు రిమాండ్ కు తరలింపు**

**- వేములవాడ డిఎస్పీ : నాగేంద్రచారి**

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన కొంపల్లి విజయను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో 2022 వ సంవత్సరంలో కోనరావుపేట మండల కేంద్రంలో తమ కబ్జాలో లేని భూమిని తమదిగా నమ్మించి, రూ. 20 లక్షల తీసుకొని, ఎక్కడ కూడా కబ్జాలో లేని 24 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి, తదుపరి భూమి హద్దుల విషయమై అడుగగా తప్పి%శీ%చుకొని తిరుగుతూ, ముస్తాబాద్ మండలం ఆవునూర్ గ్రామానికి చెందిన మంత్రి రఘు అనే వ్యక్తి తాను మాజీ నక్సలైట్ అని, మరొకసారి డబ్బుల విషయమై ఇబ్బందులకు గురిచేస్తే చంపివేస్తానని బెదిరింపులకు పాల్పడగా సదరు ముస్తాబద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన రఘు ని గతలో కోనరావుపేట పోలీసులు రిమాండ్ కి తరలించడం జరిగిందని,రఘు కి సహకరించిన మరొక వ్యక్తి అయిన ఇనుగంటి శ్రావణ్ రావు ఏ టి%శీ%కూ నివాసం: అల్వాల్ వాస్తవ్యులు కూడా తనకు చాలా పలుకుబడి ఉందని,డబ్బుల విషయమై మళ్ళీ అడిగితే మీ అంతు చూస్తానని



బెదరింపులకు పాల్పడగా విజయ పిర్యాదు మేరకు శ్రావణ్ రావు ఏ టి%శీ%కూ పై కేసు నమోదు చేసి, ఇనుగంటి శ్రావణ్ రావు ఏ టి కూ అను వ్యక్తిని కోనరావుపేట పోలీసులు గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ కురలించినట్లు వేములవాడ డిఎస్పీ కె. నాగేంద్ర చారి తెలిపారు.ఇందుకు సహకరించిన ఇతర వ్యక్తులపై కూడా దర్యాప్తు కొనసాగుతుం దని,ఎవరైనా ఇనుగంటి శ్రావణ్ రావు ఏ టి కూ చేత మోసపోయినట్లైయితే తమను సంప్రదిం చాలని,ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఈ సందర్భంగా డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు చేస్తున్న టెస్కో అధికారులు

**-లాల్ బహుట చేనేత పవర్లుమ్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి**

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కమిషన్లతో కాలం గడిపిన టెస్కో అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే పనిలో పడ్డారని లాల్ బహుట చేనేత పవర్లూన్ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి ఆరోపించారు. గురువారం సుభాష్ నగర్ లోని కార్మిక సంఘ భవనంలో లాల్ బహుట చేనేత పవర్లుమ్ కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి పంతం రవి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలోని టెస్కో అధికారుల పనితీరు చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే విధంగా ఉందని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఎటువంటి నిబంధనలు పాటించకుండానే అప్పటి అప్పటి చేనేత జోలి శాఖ మంత్రి కేటీఆర్ చెప్పిన విధంగా అనేక రకాల పనులు చేశారని, ప్రస్తుతం మాత్రం నిబంధనల పేరుతో నేత కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. కార్మికులకు రావలసిన 10% యార్న్ సబ్సిడీని గతంలో ఒక రూపాయి 42 పైసలు చెల్లించి,ప్రస్తుతం రూపాయి నాలుగు పైసలు మాత్రమే ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. గతంలో ఇచ్చిన యార్న్ సబ్సిడీ ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని అడిగితే నిబంధనల పేరుతో నేతన్నలకు నష్టం చేస్తున్నారని ఆయన అన్నారు. యాజమానులకు రావలసిన బతకమ్మ చీరల బకాయిలు గతంలో నేరుగా యజమానుల ఖాతాలోనే వేశారని,ప్రస్తుతం మాత్రం అనేక నిబంధనలు చెబుతూ ఆసాముల ఖాతాలోకి వేసి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఆసాముల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం ద్వారా యజమానులు పరిశ్రమలు నడపలేకపోతున్నారని,ఈ విషయంపై సంబంధిత శాఖ మాత్యుల దృష్టికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ మళ్లీ ఆసాముల ఖాతాలోకి డబ్బులు జమ చేయడాన్ని చూస్తూ ఉంటే ఇంకా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కనుసన్నల్లోనే చేనేత జౌళి శాఖ అధికారులు పనులు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే పనిలో ఉన్నారని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో అనేక రకాల కమీషన్లకు కక్కుర్తి పడిన అధికారులు ప్రస్తుత ప్రభుత్వ పని విధానాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని,అందుకే ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే విధంగా వ్యవహారం కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు.ఇప్పటికైనా ఈ వ్యవహారంపై సంబంధిత శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు దృష్టి పెట్టి గత ప్రభుత్వ హాయంలో నిబంధనలకు విరుద్ధంగా పనిచేసిన టెస్కో అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అదే క్రమంలో టెస్కో అధికారుల పనితీరు వలన దెబ్బతిన్న సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకుంటే విడుతలవారీగా సిరిసిల్లలో చేనేత లాల్ బావుటా పవర్లూమ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని పంతం రవి హెచ్చరించారు.గతంలో మాదిరిగా వస్త్ర పరిశ్రమ నడిచే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంతం రవి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సంఘం అధ్యక్షులు నల్ల చంద్రమౌళి,సోమ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న మన చారిటబుల్ ట్రస్ట్

**- మృతుని భార్య పుష్పలతకు రూ.5 వేలు నగదు అందజేత**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని బాల్ నగర్ కు చెందిన దురిశేటి కొండయ్య గత 19ఏళ్లుగా ఉపాధి నిమిత్తం దుబాయిలో కార్మికునిగా విధులు నిర్వహిస్తూ 48 రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అక్కడి స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. చేతిలో చిల్లిగవ్వ లేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారనే సమాచారం అందుకున్న మన చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో గురువారం మృతుని కుటుంబానికి నగదు రూ.5 వేలు ఆర్థికసాయం అందజేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో బుద్ధ జయంతి

**సూర్య, చొప్పదండి**



2568 వ బుద్ధ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంగం ఆధ్వర్యంలో స్థానిక చొప్పదండి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్ని మతాలు సమానం అని చాటిన బుద్ధుని అందరూ ఆదర్శం గా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో చొప్పదండి మండల అధ్యక్షులు కడారి గంగరాజు, ప్రధానకార్యదర్శి కళ్లేపల్లి అరవింద్, కౌన్సిలర్ కొత్తూరి మహేష్,గోలిపెల్లి మోహన్, గాధం రాజమల్లయ్య, సముద్రలా అంజయ్య, కళ్ళేపెల్లి కనుకయ్య, కడారి రాజలింగం,కడారి శంకర్, పెదేల్లి శేఖర్, కూనమళ్ళ చంద్రయ్య, వడ్లురి బాబు, కనమళ్ళ దేవరాజు, దికొండ హరీష్,కళ్లేపల్లి శర్మయ్య, లింగంపల్లి నాగరాజు, మండల అంబేద్కర్ యువజన సంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైశాఖ పౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయ ఆలయానికి పోటెత్తిన భక్తులు..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వరద వెళ్లిలో స్వయంభుగా వెలసిన శ్రీ దత్తాత్రేయ ఆలయంలో భక్తులు పోటెత్తారు. వైశాఖ పౌర్ణమి సందర్భంగా వివిధ ప్రాంతాల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి మొక్కులు ,ముడుపులు చెల్లించుకున్నారు .ఈ సందర్భంగా సత్య దత్త వ్రతాలు నిర్వహించారు. వందల ఏళ్ల నాటి ప్రాచీన్యం కలిగిన స్వయంభుగా వెలసిన దత్తాత్రేయునికి దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు .ఈ సందర్భంగా ఆలయంలో పౌర్ణమి పురస్కరించుకొని అభిషేకాలు ,అర్చనలు, సత్యనారాయణ వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చరిత్ర కలిగిన దత్తాత్రేయని దర్శించుకునేందుకు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వస్తున్నారని కానీ మధ్య మానేరు జలాశయంలో ఆలయం ముంపునకు గురి కావడంతో వర్షాకాలంలో దత్తాత్రేయుని గుట్ట చుట్టూ నీరు చేరుతుందని ప్రభుత్వం చొరవ చూపి వరద వెల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి దత్తాత్రేయుని గుట్ట వరకు రోడ్డును నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయ అర్చకులు రత్నాకర్ శర్మ మాట్లాడుతూ వైశాఖ పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దత్తాత్రేయను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారని అన్నారు. వందల ఏళ్లనాటి చరిత్ర కలిగిన దత్తాత్రేయుడు కోరిన కోరికలు తీరుస్తూ భక్తులకు కొంగుబంగారంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జూలపల్లిలో ఆహ్వాన వాలీబాల్ టోర్నమెంట్

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ క్రీడా మైదానంలో ఈనెల 26,27 తేదీల్లో కీ.శేధారబోయిన లింగయ్య యాదవ్ స్మారకార్థం ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఆహ్వాన వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తామని పెద్దపెల్లి జిల్లా వాలీబాల్ ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి తమ్మనవేని రాజయ్య తెలిపారు.జూలపల్లి తాజా మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహాయాదవ్,దారబోయిన మధుకర్ యాదవ్ వారి తండ్రి దారబోయిన లింగయ్య యాదవ్ స్మారకార్థం టోర్నమెంటు నిర్వహిస్తున్నారని పోటిలో గెలిచిన జట్టుకునగదు పురస్కారంతోపాటు జ్ఞాపికలు అందిస్తామని తెలిపారు.వారి వెంట వ్యాయామ ఉపాధ్యాయులు సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు భూసారపు రవీందర్ గౌడ్,బొమ్మనవేని సతీష్, కొమ్మ సతీష్,ఆవుల రాజు,మాజీ ఉపసర్పంచులు కొప్పుల మహేష్,అడువాల తిరుపతి,క్రీడాకారుడు పాల్గొన్నారు.

# 10 మట్టి లారీలు పట్టివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి, కమాన్పూర్ మండలాల్లోని ప్రభుత్వ భూమి/చెరువుల నుండి అక్రమంగా తవ్వకాలు జరిపి ఎలాంటి అనుమతులు లేకుండా రాఘవపూర్ ఇటుక బట్టీలకు మట్టి తరలిస్తున్న 05 వాహనాలను కమాన్ పూర్ గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకొని కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ కస్టడిలో ఉంచడం జరిగింది. అదే విధంగా రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని జేఎన్టీయూ వద్ద 5 లారీలను గిర్ధవర్ రాజబాబు మరియు రెవెన్యూ సిబ్బంది స్వాధీనం చేసుకొని రామగిరి పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయండి

## - ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు డబ్బుల చెల్లింపు - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## - గంగాధరలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వరి ధాన్యం కొనుగోళ్లను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మిగిలిపోయిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని సూచించారు. గురువారం కరీంనగర్ జిల్లా గంగాధర, లక్ష్మీదేవిపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇంకా ఏమైనా వచ్చే ఛాన్స్ ఉందా.. డబ్బులు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నారా.. అని జిల్లా కలెక్టర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అధికారులతోనూ మాట్లాడారు. పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. తేమశాతాన్ని జిల్లా



కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టి  కొనుగోలు చేసి త్వరగా మిల్లులకు పంపించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 31వ తేదీలోగా అన్ని కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు అధికారులు నడుచుకోవాలని తెలిపారు. ఐకెపి కేంద్రాల్లో కొను గోళ్లను మరింత వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ఎక్కడైనా మందకొడిగా కొనుగోళ్లు సాగుతుంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు ఎప్పటికప్పుడు ఇబ్బందులు లేకుండా డబ్బులు చెల్లిస్తున్నామని చెప్పారు. జిల్లాలో రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూస్తున్నామని తెలిపారు. అధికారులు పకడ్బందీగా వ్యవహరిస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రజినీకాంత్, ఇన్చార్జి డీసీఎస్ఓ సురేష్ రెడ్డి, తహసిల్దార్ వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

యువత చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పిలుపునిచ్చారు.గురువారం  సిరిసిల్ల,తంగల్లపల్లి ,ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన దోస్తీ మీట్ - 2024 కబడ్డీ, వాలీబాల్ క్రీడా పోటీలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు  యువత చేతిలోనే



ఉంటుందని, చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ భవిష్యత్ నాశనం చేసుకోవద్దని కోరారు. యువత పక్కదారి పట్టవద్దనే ఉద్దేశ్యంతో కమ్యూనిటీ  పోలీసింగ్ లో భాగంగా జిల్లాలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు, మాధకద్రవ్యాల వలన కలుగే అనార్ధలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దోస్తీ మీట్ - 2024 క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ క్రీడల్లో మండల స్థాయిలో గెలుపొందిన జట్లు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు.యువత చదువుతో పాటుగా అన్ని రంగాల్లో రాణించాలని, క్రీడల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అన్నారు. ఇదే స్ఫూర్తిని నిజ జీవితంలో అలవర్చుకుంటు ముందుకు సాగాలని యువతకు



పిలుపునిచ్చారు.క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా,ఆరోగ్యం గా దృడంగా ఉండడంతో పాటు మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారని అన్నారు.నిజ జీవితంలో సమిష్టి కృషి తోనే విజయాలను సులువుగా చేరుకోగలమనే దానికి ఉదాహరణ క్రీడలు అన్నారు.  ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు రఘుపతి, సదన్ కుమార్, శ్రీనివాస్, ఎస్.ఐ సుధాకర్,రమాకాంత్ సిబ్బంది , వ్యాయామ ఉపాధ్యాయులు,క్రీడాకారులు ఉన్నారు.

# నకిలీ డాక్యుమెంట్స్ తో  మోసానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

## - సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నకిలీ పత్రాలతో ప్రభుత్వ భూమిని అమ్మి మోసానికి పాల్పడ్డ  వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సిరిసిల్ల పట్టణం సంజీవయ్య నగర్ కి చెందిన రాగుల రాములు అనే వ్యక్తి 10 సంవత్సరాల క్రితం పట్టణంలోని పద్మనగర్ సర్వే నంబరు 960/%ది%, లో  363 చదరపు గజాల ప్రభుత్వ భూమిని నకిలీ డాక్యుమెంట్స్ తో ఎల్లారెడ్డిపేట్ కి చెందిన  ఉప్పుల నారాయణ అనే వ్యక్తికి అమ్మాడని డిఎస్పి తెలిపారు. బాధితుడు నారాయణ స్థలం నిజంగానే ఉందని నమ్మి మూడు లక్షల రూపాయలకు స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నాడని ఆయన వివరించారు. తర్వాత హద్దులు చూపించమంటే హద్దులు చూపకుండా నిందితుడైన రాగుల రాములు తప్పించుకుంటు తిరుగుతున్నాడని డీఎస్పీ తెలిపారు. నారాయణకు అనుమానం వచ్చి డాక్యుమెంట్ నంబర్ 2875/2013 ప్రకారం  తసీల్దార్ కార్యాలయములో చెక్ చేసుకోగా తాను కొన్న భూమి ప్రభుత్వానికి చెందినదిగా నమోదైనట్టు



తెలుసుకున్నాడన్నారు.  రాగుల రాములు చేతిలో మోసపోయానని గ్రహించిన బాధితుడు నారాయణ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా,రాగుల రాములు పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్లు డీఎస్పీ వివరించారు.నిందితుడు అయిన రాగులు రాములు పై భూ కబ్జాలకు ,చీటింగ్ లకు సంబంధించి  సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో  20 కేసులు ఉన్నాయని, రాగులు రాములు చేతిలో మోసపోయిన బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని ఆయన కోరారు.

# ధర్మపురి లో భక్తుల రద్దీ

**సూర్య ధర్మపురి:**

వైశాఖ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం ధర్మపురిలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ముందుగా పవిత్రమైన గోదావరి నదిలో స్నానం ఆచరించిన భక్తులు స్థానిక దైవమైన శ్రీ యోగ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అనుబంధ దేవాలయములైన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములను వారు దర్శించుకున్నారు. దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రేనవేషన్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించారు.





# కొండగట్టు అంజన్నకు మొక్కులు చెల్లించుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో ముందు కొండగట్టు అంజన్నకు కట్టిన ముడుపు విప్పి మొక్కులు  చెల్లించారు. ఆయన వెంట చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ జెడ్పిటిసి రామ్మోహన్ రావు పోతారం సింగల్ విండో చైర్మన్ సాగర్ రావు మల్యాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు  ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక చర్యలు

## - పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్  అమలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు  ప్రశాంతంగా సాగేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కొత్తపెల్లి తహసిల్దార్ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల  కొత్తపల్లి  (ఈ-టెక్నో),  ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల (బాలుర హాస్టల్) జగిత్యాల రోడ్ కొత్తపల్లి కేంద్రాల్లో పరీక్షలు జరగనున్న దృష్ట్యా పరీక్షా కేంద్రాల్లో, చుట్టుపక్కల, పరీక్షలు పూర్తయ్యే వరకు (200) మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.  24-05-2024 నుండి 01-06-2024 ఉదయం 09:00 గంటల నుండి పరీక్షా కేంద్రాల చుట్టూ నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సంచరించడం ఊరేగింపులు నిర్వహించడం నిషేధమని వివరించారు. కొత్తపల్లి మండల పరిధిలోని 9:00 నుంచి 12.00 %ూవీ,  2.30ూవీ% నుండి 5.30%ూవీ% వరకు.  ఇంకా పరీక్షా కేంద్రాల నుండి (200) మీటర్ల పరిధిలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్‌లను పరీక్షా ప్రక్రియ సమయంలో మూసి ఉంచాలని తహసిల్దార్ కోరారు.  ఈ ఉత్తర్వులు 24-05-2024 నుండి 01-06-2024 వరకు కొత్తపల్లి మండల పరీక్షా కేంద్రాలలో అమలులో ఉంటాయని తెలిపారు.

# నక్సల్స్ పేరుతో బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు

## - వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి

**సూర్య కోనరావుపేట**



నక్సల్స్ పేరుతో ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ డీఎస్పి నాగేంద్ర చారి హెచ్చరించారు. కబ్జాలో లేని భూమిని అమ్మి బెదిరింపులకు పాల్పడిన మరో వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డీఎస్పీ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.... వేములవాడ రూరల్ మండలం మల్లారం గ్రామానికి చెందిన కొంపల్లి విజయని మోసం చేయాలని ఉద్దేశంతో ముస్తాబాద్ మండలం ఆవుపూర్  గ్రామానికి చెందిన మంత్రి రఘు, హైదరాబాద్ అల్వాల్ కు చెందిన ఇనుగంటి శ్రావణ్ రావు లు 2022లో  కోనరావుపేట మండల కేంద్రంలో కబ్జాలో లేని భూమిని తమదిగా నమ్మించి ఆమె వద్ద రూ. 20 లక్షలు తీసుకొని 24 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేశారు..ఆ తర్వాత భూమి హద్దులు చూపించాలని పలుమార్లు  ని అడుగగా తప్పించుకొని తిరుగుతూ  తాను మాజీ నక్సలైట్ నని మరోసారి భూమి విషయంలో ఇబ్బందులకు గురి చేసిన, డబ్బులు అడిగినా చంపేస్తానని బెదిరింపులకు పాల్పడగా బాధితురాలు విజయ ఫిర్యాదు మేరకు కోనరావుపేట పోలీసులు గతంలోనే రఘును అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. అతనికి సహకరించిన అల్వాల్ కు చెందిన ఇనుగంటి శ్రావణరావు కూడా తనకు చాలా పలుకుబడి ఉందని నన్ను డబ్బులు అడిగితే అంతు చూస్తానని  బాదితురాలిని  బెదిరించడంతో  కోపరావుపేట పోలీసులు శ్రవణ్ రావు ను గురువారం  అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. దీనికి సహకరించిన ఇతర వ్యక్తులపై కూడా దర్యాప్తు కొనసాగుతుందన్నారు.శ్రావణ్ రావు, రఘు ల వల్ల ఎవరైనా మోసపోయిన బాధితులు ఉంటే పోలీసులను సంప్రదించాలని కోరారు.

# సంప్రదాయాల సమాహారం

**– నేడు బీరప్ప బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**సూర్య జూలపల్లి**

ఒక్కో సామాజిక వర్గానికి కూడా ప్రత్యేకంగా కొన్ని పండగలు ఉంటాయి. అలాంటి వాటిలో బీరప్ప పండుగ ఒకటి. దీన్ని కురుమలు జరుపుకుంటారు.

కురుమల కులదైవం బీరప్ప.. అందుకే బీరప్ప దేవున్ని అత్యంత భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. గొర్లకాపర్ల కుల వృత్తిగల కురుమలు జరిపించే అతిపెద్ద పండుగ బీరప్ప పండుగ.ఎనిమిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ వివరాలు ఎంతో ప్రత్యేకం. ఈ పండుగను శుక్రవారం నుండి శుక్రవారం వరకు అంటే ఎనిమిది రోజులు జరుపుకుంటారు. ఒకసారి పండుగ చేసుకుంటే మళ్లీ ఐదేళ్ల తర్వాత వారి వీలును బట్టి జరుపుకుంటారు. ఈపండుగలో గ్రామ ప్రజలు కూడా ప్రత్యక్షంగానో,పరోక్షంగానో పాల్గొంటారు. గొర్రెలకాపర్లు తమ గొర్రెల మందలు క్షేమంగా ఉండాలనే కాంక్షతో ఈ పండుగని నిర్వహిస్తారు. పండుగ నిర్వహించడానికి కురుమలలోనే ప్రత్యేకంగా పూజారులుంటారు.వారిని బీర్ల వారని,పట్నాలు వేసే వారిని ఒగ్గు పూజారులని అంటారు.కురుమలు బీర్ల వారిని సంప్రదించి శుభ ముహూర్తాన్ని ఎంపిక చేసుకొని పండుగకు శ్రీకారం చుడుతారు.రోజుల వారీగా ఈ పండుగ ఎలా జరుపుకుంటారో చూస్తే..శుక్రవారం తొలిరోజు గుడిలోని దేవుళ్లకు అభిషేకం చేసి



కార్యక్రమాన్ని మొదలుపెడతారు.గ్రామదేవత పోచమ్మను పూజిస్తూ ఇంటి నుండి బోనాలు చేస్తారు. గుడిలోని లింగాలను శుభ్రపరచి ఒక గొంగడిలో మూటగా కట్టి, రాత్రివేళ బీర్ల వాల్లకు తెలియకుండా ఆ మూటను గ్రామ సమీపంలోని బావిలో దాచి పెట్టి వస్తారు.శనివారం రెండవ రోజు బీర్లోల్లు ప్రత్యేక వేషాలు ధరించుకొని గత రాత్రి కురుమలు దాచిపెట్టిన లింగాలను వెతకడానికి బయలుదేరుతారు.డోల్లు, తాళాల వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్తారు. మధ్య మధ్యలో కత్తిసాము, కర్రసాము లాంటి విద్యలు ప్రదర్శిస్తూ ప్రజలని ఆనందింపజేస్తారు. లింగాలను వెతకడానికి తీవ్ర ప్రయత్నం చేసి ఎలాగైనా కనుగొంటారు. ఆ లింగాలను తెచ్చేముందు గంగపూజ చేసి గంగ బోనంతో గుడి వద్దకు తెస్తారు.ఆదివారం మూడవ రోజు రాత్రయ్యాక ప్రతి ఇంటి నుండి దేవునికి పెళ్ళి బోనాలు చేస్తారు. రాత్రి బోనాల ఊరేగింపు డోలు వాయిద్యాలతో బీర్లోల్లు కత్తి, కర్ర సాముల సాహస కృత్యాలతో గుడి వరకు శోభాయాత్ర సాగుతుంది. ఆ రాత్రి బీరప్ప కథ చెబుతారు.రాత్రంతా కథ చెబుతూనే ఉంటారు.

ఇదే రోజు ఊరుమీద సరుగు సల్లుడు కార్యక్రమం ఉంటుంది.సోమవారం నాలుగో రోజు పండుగలో ఇది అతి ముఖ్యమైన రోజు బీరప్ప-కామరాతిల కళ్యాణం,లగ్నపట్నం జరుగుతుంది. ఉదయం నుండి కథ చెబుతారు. ఇదే రోజు గొర్లపై సరుగు చల్లుడు కార్యక్రమం జరుగుతుంది. ఆదివారం రాత్రి ప్రారంభమైన కథ సోమవారం దేవుని పెళ్ళి జరిగే వరకూ చెబుతూనే ఉంటారు.దేవుని పెళ్ళి రోజు కురుమలు వారి బంధువులు, స్నేహితులు, సమీప గ్రామాల ప్రజలు,గ్రామ ప్రజలు, నాయకులు కులాలకుతీతంగా పాల్గొని కళ్యాణన్ని వీక్షిస్తారు.మంగళవారం ఐదవ రోజు ఉదయం జోగెత్తడం,సాయంత్రం నాగవెల్లి బోనాల శోభాయాత్ర జరుపుతారు.బుధవారం ఆరవ రోజు ఉదయం నాగవెల్లి పట్నం, అగ్నిగుండాలు, దేవుళ్లకు ఓడిబియ్యం కార్యక్రమాలు చేస్తారు. కామరాతిని ముల్లె కట్టడం, ఎత్తుకోవడం. గురువారం ఏడవ రోజు ఎట్టి ముల్లెలు మోయడం, దేవుని పూజారి కథ చెప్పడం జరుగుతుంది.శుక్రవారం పండుగలో చివరిరోజు. కురుమలు గుడి ప్రాంగణంలో వనభోజనాలు ఏర్పాటు చేసుకుంటారు. వారం రోజుల పాటు జరిగిన పండుగ మధురానుభూతులు మననం చేసుకుంటారు. కార్య క్రమాన్ని నిర్వహించిన పూజారులకు వీడ్కోలు చెబుతూ గ్రామ పొలిమేర దాటేవరకు వారిని సాగనంపడంతో పెద్దపండుగ పూర్తవుతుంది.

## ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు..

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని గోదురు గ్రామంలో బుద్ధ జయంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్ రావు బుద్ధ విగ్రహానికి పుష్ప నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి చక్కటి జీవన విధానాన్ని అందించిన గౌతమ బుద్ధుడు గొప్ప దర్శనీయకుడని ఆయన చూపిన మార్గం ఆచరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, మాజీ సర్పంచ్ కోటగిరి మురళి, మాజీ ఉపసర్పంచ్ మల్ల తిరుపతిరెడ్డి, విగ్రహ దాత భూరం జనార్ధన్, ఎండి రహీం, గంగాధర్, నారాయణ, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ ని తనిఖీ చేసిన డీపీవో

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి ఆశలత ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. త్రాగు వసతుల ను, పారిశుధ్య పనులను పరిశీలించారు. అదే విధంగా సెగ్రిగేషన్ షెడ్, నర్సరీ, తదితర పనులను పరిశీలించారు. పనులు నిర్వహించడం లో ఎటువంటి జాప్యం చేయవద్దని గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.

## ఇసుక రీచ్ ను అడ్డుకున్న గ్రామస్తులు

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని మూలవాగులో ఇసుక రీచ్ ను గ్రామస్తులు గురువారం అడ్డుకున్నారు.అధికారుల పర్మిషన్ తో ఇసుక రీచ్ నుండి సుమారు 50 ట్రాక్టర్ల తో ఇసుకను తరలించేందుకు వాగులోకి వెలుతుండగా గ్రామస్తులు ఇసుక రవాణా చేయద్దంటూ అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ తహసిల్దార్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో చర్చించిన వారు వినకపోవడంతో అక్కడి నుండి అధికారులు వెనుతిరిగి వెళ్లారు. ఇసుక రీచ్ తో భూగర్భ జలాలు అడుగంటిపోయి నీరు లేక బోరుబావులు ఎండిపోతున్నాయని వెంటనే ఇసుక రీచ్ ను నిలిపివేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

## సింగరేణి సీఎండీ ఎన్.బలరాం తో ఆస్ట్రేలియా ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ భేటీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో నిర్దేశించుకున్న 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్య సాధనకు అవసరమైన ఆధునిక మైనింగ్ టెక్నాలజీ, శాస్త్ర సాంకేతిక విషయాల్లో సహకారం అందించే విషయంలో ఆస్ట్రేలియా దేశ ట్రేడ్, ఇన్వెస్ట్మెంట్ కమిషనర్ డెనిస్ ఈటెన్ సంస్థ సీఎండీ ఎన్. బలరాం గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎండీ ఎన్.బలరాం మాట్లాడుతూ.. ప్రస్తుతం సింగరేణిలో ఉపయోగిస్తున్న సాంకేతికత, ఈ ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి, రవాణా, టర్నోవర్, సంస్థ వృద్ధి రేటును వివరించారు. అలాగే బొగ్గు ఉత్పత్తి తో పాటు వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా థర్మల్, సోలార్ రంగాల్లోకి విజయవంతంగా అడుగుపెట్టిందని వివరించారు. వ్యాపార విస్తరణ లో భాగంగా ఇతర రంగాల్లోని అవకాశాలను పూర్తిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు.. గతంలో ఆస్ట్రేలియా దేశానికి చెందిన సింటార్స్ తదితర సంస్థలతో మైనింగ్, రక్షణ, సాంకేతిక విషయాల్లో సేవలు స్వీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. సింగరేణిలో అమలవుతున్న సాంకేతికతను, సంస్థ చేపడుతున్న నూతన వ్యాపార విస్తరణ చర్యలను స్వయంగా చూసేందుకు నవంబరులో ఆస్ట్రేలియా బృందం సింగరేణి ప్రాంతంలో పర్యటించనుందని ఆస్ట్రేలియా కమిషనర్ డెనిస్ ఈటెన్ వివరించారు. అలాగే మైనింగ్ రంగంలో నూతన సాంకేతికతలపై తమ దేశంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్థ ప్రగతికి దోహదపడే అంశాలపై తగిన సహకారాన్ని అవసరమైనప్పుడు స్వీకరిస్తామని సీఎండీ ఎన్.బలరాం పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ భేటీలో ఆస్ట్రేలియా కమిషనర్ తో పాటు బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ రామకృష్ణ దగ్గ్రాల ఉన్నారు.

## విద్యుత్ వైరు తెగి పడి గేదె మృతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్ మండలం అంతర్గంలో పాడి రైతు బొందుగుల స్వామి రెడ్డికి చెందిన గేదె గురువారం గ్రామ శివార్లలోని పొలాల్లో మేత మేస్తుండగా అక్కడే వున్నా త్రి ఫేస్ కరెంటు తీగ తెగి గేదెపై పడింది. దీంతో విద్యుత్ షాక్ కు గురైన గేదె అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ సుమారు 50 వేలు ఉంటుందని, తనను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

## వరి ధాన్యం తరలింపును వేగవంతం చేయండి

**– అడిషనల్ కలెక్టర్ రాంబాబు**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



రైతులు పండించిన వరి ధాన్యం ను త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం కొడిమ్యాల్ మండలం లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అకాల వర్షాల వలన పంట నష్టం గురించి తెలుసుకున్నారు. రెండు,మూడు రోజులలో పూర్తి స్థాయి లో కొనుగోలు కేంద్రాలు పూర్తి చేయాలనీ , రైస్ మిల్లు లను సందర్శించి వెంటనే దించుకోవాలని వెంట వెంటనే లారీలను సంబంధిత కొనుగోలు కేంద్రలకు పంపాలని సూచించారు . ఆయన వెంట డి.యం.సివిల్ సప్లయిస్ హతిరామ్, %ఖీ×% స్వామి, తహసిల్దార్ రాజమణి పలువురు అధికారులు ఉన్నారు.

## నేడు పాలిసెట్ ప్రవేశ పరీక్ష

**సూర్య జగిత్యాల**

రాష్ట్రవ్యాప్తంగా డిప్లమో కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే పాలిసెట్-2024 ప్రవేశ పరీక్షను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు జగిత్యాల ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్, పాలిసెట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అరిగెల అశోక్ తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాలిసెట్ ఎంట్రెన్స్ ను పకడ్బందీగా నిర్వహించాలని గురువారం సమావేశం నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అందులో 2190 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించి స్టేట్ అబ్జర్వర్ తో పాటు ఏడుగురు అబ్జర్వర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేశారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు సమయానికంటే గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడర న్నారు. ఓఎంఆర్ విధానంలో నిర్వహించే ఈ పరీక్షకు బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ మాత్రమే వాడాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కో ఆర్డినేటర్ పడాల తిరుపతి, చీఫ్ సూపరింటెంట్లు డి.కరుణాకర్, ఎన్.సందీప్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నదాతల ఆందోళన

**– రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో**

**సూర్య,రాయికల్**



కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల అకాల వర్షాలకు ధాన్యం తడిసిపో యి,అధిక ఎండలకు తేమశాతం తగ్గిపోయి తీవ్రంగా నష్టపోతున్నా మని ఆవేదన వ్యక్తం చేస్తూ అన్నదాతలు ఆందోళన బాట పట్టిన సంఘటన రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో గురువారం జరిగింది.గ్రా మంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం,కేంద్రంలో పోసి నెల గడుస్తున్న ధాన్యాన్ని తూకం చేయడం లేదని, తూచిన ధాన్యాన్ని మిల్లులకు తరలించకపోవడంతో అకాల వర్షాలతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తూ రాయికల్ రామాజీపేట ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం తూకంలో మోసం చేస్తున్నారని,ఒక్కో సంచికి రెండు నుండి మూడు కిలోల చొప్పున అధిక తూకం చేస్తున్నారని,లారీల యజమానులు సైతం రైతుల నుండి వసూళ్లకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి,రాస్తారోకో నిర్వహించడంతో దాదాపు రెండు గంటల పైగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిం ది. అధికారులు వచ్చేదాకా ఆందోళన విరమించమని రైతులు బీష్మించుకొని కూర్చోవడంతో,వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.ఇట్టి విషయం తెలుసుకున్న పోలీసులు రైతులకు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినకపోవడంతో రెవెన్యూ అధికారులకు సమాచారం అందజేశారు.దీంతో స్థానిక తహసిల్దార్ ఏం.ఏ ఖయ్యూం వెంటనే స్పందించి రైతుల వద్దకు వచ్చి ధాన్యాన్ని సత్వరమే తరలించేలా చర్యలు తీసుకుంటామని,తూకం చేయని ధాన్యాన్ని సైతం వెంటనే తూకం చేసే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ రైతులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణం ఆదర్శనగర్ బంధంపల్లి చెరువు సమీపాన ఉన్న కాలువలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి వయసు సుమారు 42 45 మధ్య ఉంటుందని తెల్లని చుక్క నీలిరంగు లుంగీ పంచ ధరించి ఉన్నట్లు తెలిపారు. మృతుడి ని గుర్తిస్తే 8712656505 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని పెద్దపల్లి ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.